క్లుప్తంగా

శ్రీ ఆండాళ్‌ అమ్మవారికి సారె సమర్పణ



నగరంపాలెం: స్థానిక లాలాపేటలోని శ్రీపద్మావతి ఆండాళ్‌సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస సేవా కాలం సందర్భంగా బుధవారం శ్రీ వెంకటేశ్వ రస్వామి మహిళా గోష్టి ఆధ్వర్యంలో శ్రీఆం డాళ్‌ అమ్మవారికి సారె సమర్పించారు. సభ్యులు వెంకటసుబ్బమ్మ, కనకదుర్గం, సత్య వాణి, శ్రీలక్ష్మి, దేవస్థానం ఈవో సుభద్ర పాల్గొ న్నారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవా రుజామున ఐదు గంటలకు శ్రీ స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభమవుతుందని ఈవో తెలిపారు. కొత్తపేటలోని శ్రీజగన్నాథ స్వామి దేవస్థానంలో ఉత్తర ద్వారా దర్శనం తెల్లవారుజామున ఐదున్నరకు మొదలవుతుం దని పేర్కొన్నారు.

రైతు బజార్లలో పక్కాగా ప్లాస్టిక్‌ నిషేధం

కొరిటెపాడు(గుంటూరు): కేంద్ర ప్రభుత్వ ఆదే శాల మేరకు గుంటూరు నగరంలోని కొత్తపేట, పట్టాభిపురం, ఆర్‌టీసీ బస్టాండ్‌ రైతు బజా ర్లలో పూర్తి స్థాయిలో ప్లాస్టిక్‌ నిషేధం అమలు చేస్తున్నట్లు మార్కెటింగ్‌శాఖ సహాయ సంచా లకులు బి.రాజాబాబు తెలిపారు. బుధవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. కూరగాయలు, పూలు కోసం రైతు బజార్లకు వచ్చే వినియోగ దారులు తమ ఇంటి వద్ద నుంచే చేతి సం చులను వెంట తెచ్చుకోవాలని సూచించారు. రైతులు, డ్వాక్రా మహిళలు ఎవరైనా ప్లాస్టిక్‌ కవర్లను వినియోగదారులకు ఇస్తే భారీ జరి మానా విధిస్తామని హెచ్చరించారు. పర్యా వరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు కూడా ప్లాస్టిక్‌ నిషేధానికి స్వచ్ఛందంగా సహకరించా ల్సిందిగా ఆయన కోరారు.

గిరిజన విద్యార్థి సేన కేలండర్‌ ఆవిష్కరణ

గుంటూరు ఎడ్యుకేషన్‌: గిరిజన విద్యార్థి సేన నూతన సంవత్సర కేలండర్‌ను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించాలని, ఈ విషయంలో ప్రభుత్వ పరంగా సహాయాన్ని అందించేం దుకు సిద్ధంగా ఉన్నామని కృష్ణదేవరాయలు పేర్కొన్నారు. గిరిజన విద్యార్థి సేన రాష్ట్ర అధ్య క్షుడు కేతావత్‌ పాండునాయక్‌ మాట్లాడుతూ గిరిజన పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు ఉద్దేశించిన బెస్ట్‌ అవైలబుల్‌ స్కూల్స్‌ పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించేందుకు ప్రతి మండలంలో కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు రామావత్‌, అంజి నాయక్‌, మంత్రు నాయక్‌, కేసన నాయక్‌ పాల్గొన్నారు.

ఎన్‌టీపీ కేలండర్‌ ఆవిష్కరణ

గుంటూరు ఎడ్యుకేషన్‌: నోబుల్‌ టీచర్స్‌ అసోసి యేషన్‌ (ఎన్‌టీఏ) నూతన సంవత్సర కేలండ ర్‌ను డీఈవో సీవీ రేణుక బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెన్త్‌ పబ్లిక్‌ పరీక్షల్లో గుంటూరు జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యా యులు కృషి చేయాలని సూచించారు. ఎన్‌టీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న టెన్త్‌ విద్యార్థులకు జెడ్పీ ద్వారా స్టడీ మెటీరియల్‌, అల్పాహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌టీఏ రాష్ట్ర అధ్య క్షుడు ఎస్‌. వెంకట్రావు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బీవీ నాగేశ్వరరావు, పల్నాడు, గుం టూరు జిల్లా శాఖల అధ్యక్షులు కె. సాంబశివ రావు, షేక్‌ అబ్దుల్‌ ఖలీల్‌, నాయకులు పి. సాయి విశ్వనాథ్‌, పి. లలితబాబు, టి. శ్రీనివా సరావు, ఏ. వరగోపాల్‌ పాల్గొన్నారు.

29, 30 తేదీల్లో టాక్సీకాలజీ పై జాతీయ సదస్సు



ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయంలోని జువాలజీ అండ్‌ ఆక్వాకల్చర్‌ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల యూజీసీ జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్‌, విభాగాధిపతి ఆచార్య వి. వెంకట త్నమ్మ తెలిపారు. రీసెంట్‌ అడ్వాన్సెస్‌ ఇన్‌ టాక్సికాలజీ, ఇమ్యునాలజీ అండ్‌ బయోడైవ ర్సిటీ అనే అంశంపై ఈనెల 29, 30 తేదీలలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్రోచ ర్‌ను బుధవారం యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.గంగాధర రావు, రిజిస్ట్రార్‌ ఆచార్య జి. సిం హాచలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ సదస్సు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిం చారు. రిజిస్ట్రార్‌ సింహాచలం మాట్లాడుతూ జాతీయ సదస్సు నిర్వహణకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. వెం కటరత్నమ్మ మాట్లాడుతూ జాతీయ సదస్సుకు పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.

గురువుల దాతృత్వం

- పబ్లిక్‌ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందజేత
- గుంటూరులోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శ్రీకారం
- స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఉపాధ్యాయులు



విద్యార్థినులకు అల్పాహారాన్ని అందజేసిన హెచ్‌ఎం ఖాసిం, ఉపాధ్యాయులు

గుంటూరు ఎడ్యుకేషన్‌: ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురు చూడటం మానుకుని తొలి అడుగు మనమే వేద్దామని గట్టిగా నిర్ణయించు కున్న ఉపాధ్యాయులు విద్యార్థుల కడుపు నింపేం దుకు ముందుకు కదిలారు. పదో తరగతి పబ్లిక్‌ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు అనుకున్నదే తడవుగా సొంత ఖర్చుతో అల్పాహా రాన్ని ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. గుం టూరు బ్రాడీపేట సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 95 మంది విద్యార్థినులు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఉదయం 8 గంటలకు పాఠశాలకు వచ్చిన వీరంతా సాయంత్రం 6 గం టల వరకు ఉంటున్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం సాయంత్రం వరకు ఆకలితో ఉం టున్నారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు షేక్‌ మొహ్మద్‌ ఖాసిం ఆధ్వర్యంలో ఉపా ధ్యాయుల బృందం సొంత ఖర్చుతో అల్పాహారం అందించాలని నిర్ణయించుకుంది. గత రెండు రోజులుగా దాన్ని ఆచరణలోకి తెచ్చారు. అల్పా హారానికి అయ్యే ఖర్చును ప్రతి రోజూ ఒకరు చొప్పున భరించేందుకు నిర్ణయించుకున్నారు. విద్యార్థినులకు ఇష్టమైన విధంగా సమోసాలు, గుగ్గిళ్లు, అలసందలు, పండ్లు అందిస్తున్నారు. ఈ విధంగా హెచ్‌ఎం సహా 26 మంది ఉపాధ్యా యులు వ్యక్తిగతంగా ఖర్చు చేస్తున్నారు.

దాతల సహకారంతో పరీక్షల వరకు కొనసాగిస్తాం



టెన్త్‌ పరీక్షల్లో విద్యార్థినులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలనే ఉద్దేశంతో వారికి సాయంత్రం వేళలో అల్పాహారాన్ని అందిస్తున్నాం. ముందుగా ఉపాధ్యాయులందరం రోజు కొకరు చొప్పున ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. మార్చి 17 నుంచి పరీక్షలు ప్రారం భం కానున్న దృష్ట్యా, అప్పటి వరకు దీనిని కొనసాగించేందుకు దాతల సహకారం తీసుకుంటాం. ఇప్పటికే లయన్స్‌ క్లబ్‌ నుంచి అంగీకారం తీసుకున్నాం.

–షేక్‌ మొహ్మద్‌ ఖాసిం, ప్రధానోపాధ్యాయుడు

సొంత పిల్లలుగా భావించి అందిస్తున్నాం



ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న టెన్త్‌ విద్యార్థినులు ఆకలితో ఇబ్బం దులు పడరాదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. సొం త పిల్లలుగా భావించి, అల్పాహారాన్ని అందిస్తున్నాం.

–షేక్‌ నసీమాబేగం, ఉపాధ్యాయురాలు

విద్యతోనే ముస్లింల అభ్యున్నతి



ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మదరసా విద్యార్థులు

ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

పట్నంబజారు: విద్యతోనే ముస్లింల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్ఫూర్తి ఫౌండేషన్‌ వ్యవస్థాప కులు లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. స్ఫూర్తి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో బుధవారం రెడ్డి కళాశాల సమీపం లోని భవానీపురంలో ఉన్న మదరసాలో విద్యార్థు లకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా అప్పి రెడ్డి మదరసాను పరిశీలించి వివరాలు అడిగి తెలు సుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద ముస్లిం కుటుంబాల్లో విద్యాకాంతులు నింపడంలో మదరసాలు కీలక పాత్ర పోషిస్తు న్నాయని తెలిపారు. సమాజంలో పేదరికాన్ని తరి మికొట్టే ప్రధాన ఆయుధం విద్యామాత్రమేనని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ వాస్తవాన్ని తెలు సుకుని విద్య ద్వారా ముందుకు సాగాలని సూచిం చారు. స్ఫూర్తి ఫౌండేషన్‌ ద్వారా అన్ని విధాలా అం డగా ఉంటామని తెలిపారు. ముస్లిం కుటుంబాల్లో పేదరికాన్ని దూరం చేసేలా చేస్తున్న మదరసాల కృషి అభినందనీయమన్నారు. మదరసాల సంక్షే లానికి తమవంతు సహకారంగా మౌలిక వస తుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్‌ నిర్వాహకులు, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్పొరేటర్లు బండా రవీం ద్రనాథ్‌, షేక్‌ రోషన్‌, ఈరంపాటి వెంకటకృష్ణ (ఆచారి), అచ్చాల వెంకటరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, దూపాటి వంశీ, పాపతోటి అం బేద్కర్‌, వెలుగూరి రత్నప్రసాద్‌, బత్తుల దేవానం ద్‌, సత్యనారాయణరెడ్డి, రియాజ్‌, గోళ్ల శివశంకర్‌ యాదవ్‌, వెంకటరెడ్డి, షేక్‌రబ్బాని, రామిరెడ్డి, మున్న, ఆసిఫ్‌, సమీర్‌, మజీద్‌, హబీబ్‌, అన్వర్‌, రెహమాన్‌, ఒర్సు శ్రీనివాసరావు, చల్లా కోటి, రమేష్‌ప్రసాద్‌, మాధవరావు, వలి, చిన్న, అంక మ్మరావు పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించారు.

వచ్చే నెల 1న టైనీ క్రాఫ్టర్స్‌ బాలోత్సవం



బాలోత్సవం బ్రోచర్‌ విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్‌: విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీయడంలో బాలోత్సవాలు దోహదం చేస్తాయని ఎమ్మెల్సీ కేఎస్‌ లక్ష్మణరావు అన్నారు. అమరావతిరోడ్డులోని హిందూ ఇంజినీ రింగ్‌ కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఒకటో తేదీన ఉన్నత పాఠశాలస్థాయి విద్యార్థుల కోసం టైనీ క్రాఫ్టర్స్‌ పేరుతో నిర్వహిస్తున్న బాలోత్సవం బ్రోచర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రత్యేక పోటీల ద్వారా చదువుతోపాటు విద్యా ర్థుల్లో సృజనాత్మకతను, కళా నైపుణ్యాలను వెలికి తీసేందుకు చేపట్టిన బాలోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కళాశాల కరస్పాండెంట్‌ చెరుకు రామకృష్ణమూర్తి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిలో భాగంగా గత నెల నిర్వహించిన అధ్యాత్మిక ఉత్సవాలు విజయవంతమయ్యాయని తెలిపారు. ఈ స్ఫూర్తితో ఫిబ్రవరి ఒకటో తేదీన గుంటూరు నగరంతో పాటు జిల్లాస్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు క్విజ్‌, సింగింగ్‌, నృత్యం, డిబేరాత, అనుకరణ, క్రాఫ్ట్‌, క్రియేటివ్‌ ఇమేజిన్‌, సెమరల్‌, కన్న తదితర అంశాల్లో పెద్దఎ త్తున పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. నగదు బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థికీ ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు వివ రించారు. పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు పోటీ లకు సంబంధించిన వివరాలను పాఠశాలలకు పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీ రింగ్‌ కళాశాల వైస్‌ ప్రిన్సిపాల్‌ వజ్రాల నర్సిరెడ్డి, హిందూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ పీఎం ప్రసాద్‌, వైస్‌ ప్రిన్సిపాల్‌ కేబీఎస్‌ దుర్గాప్రసాద్‌, వేణుగో పాల్‌ పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

నగర కమిషనర్‌ పులి శ్రీనివాసులు



స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్‌

నెహ్రూనగర్‌: స్థానిక సమస్యలపై ప్రజలు అందించే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగర కమిషనర్‌ పులి శ్రీనివాసులు ఆదే శించారు. సమస్యను సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలి పారు. ఆయన బుధవారం పీజీఆర్‌ఎస్‌, డయల్‌ యువర్‌ కమిషనర్‌కి ప్రజలు నుంచి అందిన అర్జీల్లో భాగంగా నల్లచెరువు, లక్ష్మీనగర్‌, సాయి నగర్‌, విద్యా నగర్‌ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అర్జీదారులతో సమస్యలపై చర్చించారు.పరిష్కార చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తొలుత నల్లచెరువు 18వ లైన్‌లో అర్జీదారులతో మాట్లాడారు. ఇంటింటి చెత్త సేకరణ ప్రతి రోజూ నూరు శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని, రోడ్లకు ప్యాచ్‌ వర్క్‌ చేపట్టాలని ప్రజారోగ్య, ఇం జినీరింగ్‌ అధికారులను ఆదేశించారు. నల్లచెరువు ప్రధాన రహదారిలో మేజర్‌ డ్రెయిన్‌పై ఆక్రమ ణలు, అంతర్గత రోడ్లపైకి ర్యాంప్‌లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు అందు తున్నాయని తెలిపారు. ఆక్రమణదారులకు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని నోటీసులు ఇవ్వాలని చెప్పారు. అప్పటికీ స్పందించని పక్షంలో ఆక్రమణలను పట్టణ ప్రణాళిక దళం ద్వారా తొల గించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశిం చారు. అనంతరం లక్ష్మీనగర్‌, సాయి నగర్‌లో పర్య టించారు. ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని తెలిపారు. డ్రెయిన్ల నిర్మాణాలకు, ప్రస్తుతం ఉన్న డ్రెయిన్లకు కల్వర్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏఈని ఆదేశిం చారు. నల్లచెరువులోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి, పరిసరాల్లో పరిశుభ్రతా వాతావరణం ఉండేలా చూడా లన్నారు. హిందూ కాలేజ్‌ సర్కిల్‌ నుంచి ఈస్ట్‌ లూథరన్‌ చర్చి రోడ్‌లో బీటీ లేయర్‌ పనులను తనిఖీ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీ రింగ్‌ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించా రు.పర్యటనలో ఎంహెచ్‌ఓ డాక్టర్‌ రవిబాబు, డీఈ ఈలు మధుసూదనరావు, రమేష్‌ బాబు, ఏఎం హెచ్‌ఓ రాంబాబు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాలి

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌ మున్సిపల్‌ స్టేడియంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని నగర కమిషనర్‌ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై నగరపాలక సంస్థ కౌన్సిల్‌ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్‌ మాట్లాడుతూ ఎన్టీ ఆర్‌ మున్సిపల్‌ స్టేడియంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో నాలుగు రోజుల పాటు సం క్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించను న్నామని పేర్కొన్నారు. సంబరాలు జరిగే స్టేడి యంలో వాలీబ్‌ వసతులు ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్‌ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్‌ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివా సరావు, సీహెచ్‌.శ్రీనివాస్‌, టి.వెంకట కృష్ణయ్య, ఎస్‌ఈ నాగమల్లేశ్వరరావు, డీసీపీ సూరజ్‌ కుమార్‌ పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి విద్యార్థిని ఎంపిక



జాస్మిన్‌ను అభినందిస్తున్న అనితాదేవి

గుంటూరు ఎడ్యుకేషన్‌: కర్ణాటకలోని గుల్బర్గా విశ్వ విద్యాలయంలో ఈనెల 14 నుంచి 21 వరకు జరగనున్న జాతీయ సమైక్యత శిబిరా నికి టీజేపీఎస్‌ డిగ్రీ కళాశాల ద్వితీయ సం వత్సర విద్యార్థిని, ఎన్‌ఎస్‌ఎస్‌ వలంటీర్‌ షేక్‌ జాస్మిన్‌ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ ఎస్‌. అనితాదేవి పేర్కొన్నారు. పట్టాభిపురంలోని టీజేపీఎస్‌ కళాశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్‌ కేవీ బ్రహ్మం మాట్లాడుతూ శిక్షణ శిబిరంలో భాగం గా లలిత కళలు, సంస్కృతి, స్ఫూర్తిదాయకమైన తరగతుల ద్వారా సామాజికపరమైన అం శాలు, వ్యక్తిత్వ వికాసంలో ముందుకు వెళ్లడం పై అవగాహన కల్పిస్తారని తెలిపారు. దేశాభి వృద్ధిలో ఎన్‌ఎస్‌ఎస్‌ వలంటీర్ల పాత్ర ఏ విధం గా ఉండాలనే విషయమై శిక్షణ కల్పిస్తారని వివ రించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు పోలిశెట్టి శ్యాం సుందర్‌, సభ్యుడు నాగసుంద రం, ఎన్‌ఎస్‌ఎస్‌ నిర్వాహణాధికారులు జేవీ సు ధీర్‌కుమార్‌, ఆర్‌. జయశైలజ విద్యార్థినిని అభి నందించారు.

స్వామిభక్తిలో నగరపాలక ఉద్యోగులు

- డిప్యూటీ మేయర్‌ వ్యాఖ్యలను సాకుగా చూపి ఉద్యోగులు రెండు రోజుల పాటు నిరసన
- రిజిస్టర్‌లో సంతకాలు చేసి మరీ పాల్గొన్న ఉద్యోగులు
- కమిషనర్‌ మెప్పు కోసమే ఉద్యోగులు ఇదంతా చేస్తున్నారని ఆరోపణలు



జనసేన నాయకులతో కలిసి నగరపాలక సంస్థ నుంచి కలెక్టరేట్‌ వరకు నిరసన చేసుకుంటూ వెళుతున్న కార్పొరేషన్‌ ఉద్యోగులు (ఫైల్‌)

నెహ్రూనగర్‌: ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా సర్వీస్‌ రూల్స్‌కు లోబడి విధులు నిర్వహించాల్సి ఉంటుం ది. కాని గుంటూరు నగరపాలక సంస్థ ఉద్యోగులు వాటిని వాటిని అతిక్రమించి స్వామి భక్తిని ప్రదర్శిం చారు. రూల్స్‌ను అతిక్రమించి కమిషనర్‌ మెప్పుకోసం నిరసన కార్యక్రమాలు చేపట్టడంపై తీవ్ర దుమారం రేగుతోంది. జనవరి 4న జరిగిన నగరపాలక సంస్థ సాధారణ కౌన్సిల్‌ సమావేశం లో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపు ఏ విధంగా చెల్లి స్తున్నారని..పేర్చేడిపాటిబిట్లు ఏ ప్రతిపాదికన ఖర్చు చేశారో తదితర అంశాలపై డిప్యూటీ మేయర్‌ కార్పొరేటర్‌ రోషన్‌ అడిగిన ప్రశ్నకు పరిపాలన అం శంగా చూపడంపై డిప్యూటీ మేయర్‌ వనమా బాల వజ్రబాబు(డైమండ్‌ బాబు) అభ్యంతరం తెలియజే సిన విషయం తెలిసిందే...ఈ విషయంలో ఈ ప్రశ్నకు సమాధానం ఎవరూ రాకారని పలుమార్లు అడిగినప్పటికీ ఏ అధికారి స్పందించలేదు. కౌన్సిల్‌ సభ్యులంటే అధికారులకు అంత చిన్న చూపా..కా ర్పొరేటర్లు అంటే తమాషాగా ఉందా? అని డైమం డ్‌బాబు వ్యాఖ్యానించారు. దీనిపై కమిషనర్‌ పులి శ్రీనివాసులు డిప్యూటీ మేయర్‌పై సీరియస్‌ అయి మైక్‌ విసిరేసి, సభను నడిపేస్‌ కౌన్సిల్‌ నుంచి వాకౌట్‌ చేసి వెళ్లి పోయారు. ఆ తరువాత ఉద్యోగు లంతా కమిషనర్‌కు సంఘీభావంగా కౌన్సిల్‌ హాల్‌ ముందు నిరసన వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్‌ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్‌ చేశారు. దీంతో పాటు 6న ఉద్యోగులు తొలుత నగరపాలక సంస్థ కార్యాలయం ముందు నిరసన తెలియజే శారు. అక్కడ నుంచి కలెక్టరేట్‌ వరకు ప్రదర్శనగా వెళ్లి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం పై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

సంతకాలు చేసి నిరసనలు పాల్గొనడంపై దుమారం

ప్రభుత్వ ఉద్యోగి కార్యాలయంలోని సంతకం చేసి కార్యాలయంలో విధులు నిర్వహించాల్సి ఉంటుం ది. కాని ఇక్కడ ఉద్యోగులు సంతకాలు చేసి కార్పొ రేషన్‌ నుంచి కలెక్టరేట్‌ వరకు నిరసన చేసుకుంటూ రావడంపై పలు ఉద్యోగ యూనియన్‌ నాయకులే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నల్ల రిబ్బన్లు పెట్టుకుని కార్యాలయంలో విధులకు హాజరయ్యే అవకాశం ఉంది. అంతగా అయితే సీఎల్‌(క్యాజు వల్‌ లీవ్‌) పెట్టుకుని నిరసన కార్యక్రమంలో పాల్గొ నవచ్చు. కాని ఇక్కడ ఉద్యోగులు ఇవేవి చేయకుం డా తమ ఇష్టానుసారంగా డిప్యూటీ మేయర్‌పై చర్యలు తీసుకోవాలని నిరసన తెలియడంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కమిషనర్‌ మెప్పుకోసమే..

నగర కమిషనర్‌ పులి శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి ఉద్యోగులు ఆయన మెప్పు కోసం ఆహర్నిశలు పరితపిస్తున్నారు. గతంలో కమిషనర్‌గా పనిచేసిన కీర్తి చేకూరి వద్ద ఉద్యో గుల పప్పులు ఉడకలేదనే చెప్పుకోవచ్చు. ఈసారి కమిషనర్‌గా వచ్చిన పులి శ్రీనివాసులను మచ్చిక చేసుకుని ఆయన దృష్టిలో మంచి మార్కులు కొట్టేయాలని ఉద్దేశంతోనే ఉద్యోగులు సర్వీస్‌ నిబంధనలు మరిచి మరీ నిరసన కార్యక్ర మాలు నిర్వహించారనే ఆరోపణలు లేకపోలేదు. దీనికి తోడు జనసేన పార్టీ, ఇతర పార్టీ నాయకు లతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించడం చూస్తుంటే ఉద్యోగులు ఆ పార్టీకి కొమ్ముకా స్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేయకపోతే ఆందోళన



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

లక్ష్మీపురం: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్‌ అండ్‌ హెల్పర్స్‌ యూనియన్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ అన్నారు. కలెక్టర్‌ కార్యాలయ ప్రాంగణం వద్ద పోస్టుల భర్తీతో పాటు, సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సుబ్బ రావమ్మ మాట్లాడుతూ జిల్లాలో 39 వర్కర్స్‌, 66 హెల్పర్స్‌ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఏడా దిగా వాటిని భర్తీ చేయకపోవడంతో కేంద్రాలకు దూరంలో ఉన్న సిబ్బంది కూడా అదనపు భారం మోయాల్సి వస్తుందన్నారు. సమస్యలపై ఇప్పటికే వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం వల్లే ఆందోళనకు దిగాల్సి వచ్చిందని వివరించారు. గుంటూరు జిల్లా మినహా మిగతా రాష్ట్రమంతటా నియామకాలు చేపట్టలేదన్నారు. గుంటూరు జిల్లాలో ఈ ప్రక్రియ చేపట్టక పోవడా నికి కారణాలేంటని ప్రశ్నించారు. దీక్షా శిబిరానికి అంగన్‌వాడీ వర్కర్స్‌ అండ్‌ హెల్పర్స్‌ యూనియన్‌ జిల్లా అధ్యక్షురాలు ఏవియస్‌ కుమారి అధ్యక్షత వహించారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణ, సీఐటీయూ, ఆవాజ్‌ కమిటీ జిల్లా అధ్య క్షుడు, ఆశా వర్కర్ల యూనియన్‌ నేతలు మద్దతుగా నిలి చారు. అనంతరం అంగన్‌వాడీల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్సీ కె.ఎస్‌.లక్ష్మణరావు సమక్షంలో యూనియన్‌ నాయకులు వినతి పత్రం అందజే శారు. పరిశీలించి పీడీతో మాట్లాడి సమస్య పరిష్కా రానికి కృషి చేస్తామని చెప్పారు.

సందడిగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



భోగి మంట చుట్టూ కోలాటం ఆడుతున్న విద్యార్థులు

గుంటూరు ఎడ్యుకేషన్‌: సీతారామనగర్‌లోని శ్రీస రస్వతి కమిటీ ఎయిడెడ్‌ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబ రాలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిం చాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో అం దమైన రంగవల్లులను తీర్చిదిద్ది, చెరకు గడలు ఏర్పాటు చేసి, భోగి మంట వేశారు. విద్యార్థినులు సం ప్రదాయ వస్త్రధారణతో భోగిమంట చుట్టూ కోలాటం ఆడారు. 5,6,7 తరగతుల విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల కమిటీ అధ్యక్షు రాలు లగడపాటి రామలక్ష్మమ్మ, ఎంఈవో కె.జ్యోతికి రణ్‌ చిన్నారులకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంఈవో నాగేంద్రమ్మ, విశ్రాంత ఏడీ బొడ్డేశ్వరరావు, పాఠశాల కమిటీ డైరెక్టర్ల మోపర్తి వర లక్ష్మి, సంకటి సాంబశివరావు, సీహెచ్‌. ఆనందరావు, ప్రధానోపాధ్యాయురాలు మానసవీణ, ఉపాధ్యా యులు నామేరి, సంగీత, అరుణకుమారి, జయరామ పాల్గొన్నారు.

వైభవంగా సుందరకాండ హోమం

నగరంపాలెం: స్థానిక మారుతీనగర్‌ శ్రీకంచి కామకోటి పీఠ శ్రీమారుతీ దేవాలయ ప్రాంగణం లో శ్రీరామ మహా సామ్రాజ్య పట్టాభిషేక మహో త్సవాల్లో భాగంగా బుధవారం వైభవంగా సుం దరకాండ హోమం నిర్వహించారు. శ్రీమారుతి దేవాలయం, శ్రీరామ సేవా సమితి (వారధారి) సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన, ఉదయం నుంచి సాయంత్రం వరకు రామాయణ పారాయణలు నిర్వహించారు. సాయంత్రం హారతిని నీరాజనం మంత్రపు ష్పాలు సమర్పించారు. దర్శనం సేవ చేసి తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో శ్రీరామ సేవా సమితి గురువులు బ్రహ్మశ్రీ ఉలిమిరి సోమ యాజులు ఆధ్వర్యంలో జరిగ్గా, కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్‌ పర్యవేక్షించారు.

'అమ్మకు వందనం' వెంటనే విడుదల చేయాలి

లక్ష్మీపురం: కీలకమైన అమ్మకు వందనం పథకం ఏదాది గడు దా పడటంవిద్యార్థుల భవితకు తీవ్ర విఘా తమని ఆవగాహన సం స్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. అరండల్‌పేటలోని అవ గాహన సంస్థ కార్యాల యంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లా డారు. ఫీజు రీయింబ ర్స్‌మెంట్‌ పథకం వల్లనే సామాన్య, బడుగు వర్గాల విద్యా ర్థులు అత్యున్నత విద్యా సంస్థలలో కూడా చదువుకోగలు గుతున్నారన్నారు. గతంలో అమ్మఒడిగా ఇప్పుడు అమ్మకు వందనం పేరుతో పిలువబడుతున్న పథకం, విద్యా దీవెన వంటి పథకాలను సంవ త్సరాల తరబడి వాయిదా వేయటం విద్యార్థులను ఇబ్బందికలిగించేనని తెలిపారు. ఫీజులు కట్టని కారణంగా కళాశాల యాజమాన్యాలు తీవ్రం గా ఒత్తిడి చేస్తున్నాయని తెలిపారు.